వరంగల్ వాయిస్

Evening Daily

www.warangalvoice.net

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 279 శనివారం | 18 మే 2024 | పేజీలు : 08 | వెల రూ. 5


# దుష్ప్రచారం చేస్తే సహించం




2లో

నిబంధనలు పాటించని వారి సభ్యత్వాల తొలగింపు

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఏకగ్రీవ తీర్మానం

# ఈ నగరానికి ఏమైంది?





పాలకుల నిర్లక్ష్యమా.. అధికారుల తప్పిదమా

గతంలో లేని ఇబ్బందులు ఇప్పుడే ఎందుకు

కంపు కొడుతున్న వరంగల్ వ్యాపార కూడళ్లు

స్మార్ట్ సిటీ పేరుతో దోచుకున్నారా..

చినుకు పడితే చిత్తడిగా మారుతున్న ఓరుగల్లు

ఉప్పొంగుతున్న మురుగు కాలువలు

ఈ నగరానికి ఏమైంది.. గతంలో లేని ఇబ్బందులు ఇప్పుడే ఎందుకు వస్తున్నాయ్.. బల్దియా ఇంజనీరింగ్ సిబ్బంది పర్సంటేజీలకు ఆశపడి అమ్ముడు పోయారా.. స్మార్ట్ సిటీ పేరుతో పాలకులు నిధులు నొక్కేశారా.. అంటూ నగర ప్రజలు మండిపడుతున్నారు. నగరంలోని ప్రధాన రహదారుల వెంట గతంలో ఉన్న మురుగు కాలువలను తొలగించి స్మార్ట్ సిటీ పేరుతో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు బల్దియా ఇంజనీర్ల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచాయి. ఒక ప్రణాళిక ప్రకారం వీటిని నిర్మించలేదన్న ఆరోపణలున్నాయి. అదే నేటి మురుగు ముంపునకు కారణమవుతుందంటున్నారు. స్టేషన్ రోడ్డు, పాతబీట్ బజార్, మేదరి వాడ, బట్టల బజార్, ఆర్ఎన్ టీ రోడ్డు, జేపీఎన్ రోడ్డు, శ్రీ వేంకటేశ్వర స్వామి టెంపుల్, ఎల్లంబజార్‌లలో నిర్మించిన మురుగు కాలువల్లోని నీరు ఎటు వైపు పోతుందో ఎవరికీ తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. వర్షపు నీరు దేవుడెరుగు కనీసం మురుగు నీరైనా ఆ కాలువల్లో ప్రవహిస్తుందా అంటే అదీ అనుమానమే అంటున్నారు నగర జనం. పాలకుల నిర్లక్ష్యం.. అధికారుల తప్పిదంతోనే నగరం మురికికూపంగా మారుతోందని స్థానికులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. తూర్పు నియోజకవర్గం నుంచి విజయం సాధించి మంత్రి పదవిని పొందిన కొండా సురేఖ ఈ ప్రాంత దుస్థితిపై దృష్టి సారించాలని తూర్పు ప్రజలు కోరుతున్నారు.

- వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..






## కేయూ వీసీపై విజిలెన్స్ విచారణ



కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ తాటికొండ రమేశ్ అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. వర్సిటీలోని భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోకుండా కబ్జాదారులకు సహకరిస్తున్నారన్న ఆరోపణలతోపాటు నిధుల దుర్వినియోగం, పీహెచ్‌డీ అడ్మిషన్ల ప్రక్రియ, పార్ట్‌టైం లెక్చరర్ల నియామకంలోనూ అక్రమాలు జరిగినట్టు ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం చర్యలకు సిద్ధమైంది.

- వరంగల్ వాయిస్, కేయూ




8లో

## ఎమ్మెల్సీ వేతనమంతా.. విద్యార్థి, నిరుద్యోగ సంక్షేమానికే

ప్రతీ గ్రాడ్యుయేట్ గల్లా ఎగురవేసేలా వ్యవహరిస్తా

బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి

# ఈ నగరానికి ఏమైంది..?



**పాలకుల నిర్లక్ష్యమా.. అధికారుల తప్పిదమా**

**స్మార్ట్ సిటీ పేరుతో దోచుకున్నారా..**

**గతంలో లేని ఇబ్బందులు ఇప్పుడే ఎందుకు**

**చినుకు పడితే చిత్తడిగా మారుతున్న ఓరుగల్లు**

**కంపు కొడుతున్న వరంగల్ వ్యాపార కూడళ్లు**

**ఉప్పొంగుతున్న మురుగు కాలువలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలో ప్రధాన బిజినెస్ సెంటర్లుగా వెలుగొందతున్న వరంగల్ స్టేషన్ రోడ్డు, పాతబీట్ బజార్, మేదరి వాడ, బట్టల బజార్, ఆర్ఎన్ టీ రోడ్డు, జేపీఎన్ రోడ్డు, శ్రీ వేంకటేశ్వర స్వామి టెంపుల్, ఎల్లంబజార్, కాశిబుగ్గ జంక్షన్ తోపాటు పలు ప్రాంతాలు మురికి కూపాలుగా మారాయి. తేలికపాటి వర్షాలకే ఈ ప్రాంతాల్లోని మురుగు కాలువలు ఉప్పొంగి రహదారులను ముంచెత్తుతున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో వ్యాపారాలు నిర్వహించే వారికి మూడు, నాలుగు రోజులపాటు మురుగు బాధలు తప్పడంలేదు. నిజంగా ఈ ప్రాంతాలు గ్రేటర్ వరంగల్ పరిధిలో ఉన్నాయంటే ముక్కున వేలేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు విమర్శిస్తున్నారు. చిరు జల్లులకే తూర్పు నియోజకవర్గ పరిధిలోని మురుగు కాలువలన్నీ ఉప్పొంగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారన్న స్థానికులు ఆరోపిస్తున్నారు.

## తప్పెవరిది..

గతంలో స్టేషన్ రోడ్డు, పాతబీట్ బజార్, మేదరి వాడ, బట్టల బజార్, ఆర్ఎన్ టీ రోడ్డు, జేపీఎన్ రోడ్డు ప్రాంతాల్లో రహదారులకు ఇరు వైపుల ఓపెన్ టాప్ మురుగు కాలువలు ఉండేవి. స్మార్ట్ సిటీలో భాగంగా వాటిని తొలగించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరిట పైప్ లైన్లు వేశారు. అయితే వీటిని ఒక ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేయకపోవడంతో నిర్మాణం దశలోనే సగానికి పైగా వీటిలో మట్టి కూడుకుపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదే విధంగా మురుగు నీరు పల్లం వైపు కాకుండా ఇష్టారీతిగా పైప్ లైన్ నిర్మాణాలు చేపట్టారంటున్నారు. అసలు మురుగు నీటిని ఎక్కడికి పంపించాలో ప్రణాళిక లేకుండానే వీటి నిర్మాణాలు పూర్తి చేశారని ఆరోపిస్తున్నారు. నిర్మాణ సమయంలోనే చాలా ప్రాంతాల్లో పైపులు భూమి పైకి వచ్చి రాకపోకలకు అంతరాయం కలిగినా, మరికొన్ని ప్రాంతాల్లో ముగురులో కూరుకుపోయినా ఇవి ఏవీ పట్టించుకోకుండా పనులను మమా..అనిపించారన్న ఆరోపణలున్నాయి. దీంతో కొత్తగా కట్టిన మురుగు కాలువల్లో వర్షపునీరు దేవుడెరుగు కనీసం మురుగు నీరు కూడా ప్రవహించడంలేదని, ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోవడంతో తేలికపాటి వర్షానికే ఈ కాలువలు నిండి ప్రధాన రహదారులను ముంచెత్తుతున్నాయన్న విమర్శలున్నాయి. ఈ విషయంలో బల్దియా ఇంజినీరింగ్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. స్మార్ట్ సిటీ పనుల్లో పాలకులు పెద్ద మొత్తంలో పర్సంటేజీలు తీసుకొని సైడైపోగా, అధికారులు తమకెందుకులే అన్నట్లుగా వ్యవహరించారని స్థానికులు మండి పడుతున్నారు. అధికారుల తప్పిదంతోనే నేడు వరంగల్ నగరంలోని ప్రధాన వ్యాపర ప్రాంతాల్లు మురుగు కంపుతో కాలం గడపాల్సిన దుస్థితి నెలకొందంటున్నారు.



## చేతులు కాలాక..

చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ఉంది బల్దియా పనితీరు. తేలిక పాటు వర్షానికే వరంగల్ ప్రాధాన రహదారులు నీట మునుగుతుంటే రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి ఏంటని జనం ప్రశ్నిస్తున్నారు. మూడు, నాలుగు రోజులైనా ఈ ప్రాంతాల్లోని మురుగు తొలగడం లేదు. బల్దియా అధికారులు, సానిటేషన్ సిబ్బంది కష్టపడుతున్నా ప్రయోజనం చూకూరడం లేదు. మోటర్లు పెట్టి మురుగు నీటిని తోడే ప్రయత్నం చేస్తున్నా అది సత్ఫలితాలను ఇవ్వడం లేదు. కొత్తగా నిర్మించిన మురుగు కాలువల నిర్మాణాల్లోనే అక్రమాలు చోటుచేసుకోవడంతో కింది స్థాయి ఉద్యోగులు, సిబ్బందికి ఇది ఒక సవాలుగా మారుతోంది. మురుగును తొలగించేందుకు పడరాని పాట్లు పడుతున్నారు.

## మంత్రి చొరువ చూపాలి..

తేలిక పాటి వర్షానికే వరంగల్ లోని చాలా ప్రాంతాలు మురికి కూపాలుగా మారుతున్నాయి. నాలుగైదు రోజులైనా మురుగు తొలగడం లేదు. అదే భారీ వర్షం పడితే పరిస్థితి ఏంటని అందరూ ఆందోళన చెంతున్నారు. ఈ విషయంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి విజయం సాధించి మంత్రిగా విధులు నిర్వహిస్తున్న కొండా సురేఖకు నగరంపై పూర్తి పట్టు ఉంది. బల్దియా పాలకవర్గం, అధికారుల నిర్లక్ష్యం, ముందు చూపు లేమి కారణంగా కంపు కొడుతున్న ఈ ప్రాంతాలపై మంత్రి దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. లేకుంటే రానున్న రోజుల్లో ఈ ప్రాంత వ్యాపారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొక తప్పదని హెచ్చరిస్తున్నారు.

# దుష్ప్రచారం చేస్తే సహించం

**నిబంధనలు పాటించని వారి సభ్యత్వాల తొలగింపు**

**గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఏకగ్రీవ తీర్మానం**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన కమిటీపై పదేపదే దుష్ప్రచారం చేస్తున్న సభ్యులపై కఠినంగా వ్యవహరించాలని, నిబంధనలు పాటించని వారి సభ్యత్వాన్ని తొలగించాలని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ఆధ్యక్షతన శనివారం హనుమకొండలోని ప్రెస్ క్లబ్ లో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అదే విధంగా ప్రెస్ క్లబ్ ఆర్థిక లావాదేవీల్లో అవకతవకలకు పాల్పడ్డారనే అభియోగాలు ఎదుర్కొంటూ, పోలీస్ కేసు నమోదైన గత కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాళ్ల వెంకట్ ల ప్రాథమిక సభ్యత్వాలను రద్దు చేస్తూ తీర్మానించారు. అదే విధంగా లావాదేవీల విషయంలో చెక్ పవర్ ఉన్నవారు మాత్రమే అవకతవకలకు బాధ్యులవుతారని, అలా కాకుండా చేసిన అక్రమాలకు కమిటీ మొత్తం బాధ్యత వహిస్తుందని కొందరు పనిగట్టుకుని చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఈసీ సమావేశం తీవ్రంగా ఖండించింది. పోలీస్ కేసు విషయంలో వారు అడిగిన పూర్తి సమాచారం ఇప్పటికే అందించామని, ఇంకేమైనా ఆధారాలు అవసరమైతే సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేసింది. భవిష్యత్తులో లీగల్ గా ముందుకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తే అందుకు తగిన ఫీజులు క్లబ్ నుంచి చెల్లించాలని నిర్ణయించారు. క్లబ్ ఆవరణలో సలహాలు, సూచనలు, ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రత్యేక బాక్స్ ఏర్పాటు చేయాలని, ప్రతీ వారం వాటిపై సమీక్ష చేయాలని నిర్ణయించారు. అదే విధంగా క్లబ్ సాధారణ సభ్యులకు ఆటవిడుపుగా స్పోర్ట్స్ నిర్వహించాలని తీర్మాణించారు. క్లబ్ ఆవరణలోని షట్టర్ల కిరాయిలను రూ.25 వేల నుంచి రూ.32 వేలకు పెంచారు. పెరిగిన కిరాయిలు మార్చి-2024 నుంచి అమలులోకి వస్తుందని ప్రకటించారు. ఈవా-ఐవీఎఫ్ సెంటర్ కిరాయిని రూ.71,500 నుంచి రూ.1.10లక్షలకు పెంచుతూ చేసిన నిర్ణయానికి ఆమోదం తెలిపారు. అదే విధంగా క్లబ్ ఆస్తిగా ఉన్న లిఫ్ట్ ను ఐవీఎఫ్ సెంటర్ వారు కూడా వాడుకునేలా నిర్ణయించారు. అయితే లిఫ్ట్ రిపేర్లు, కరెంట్, మెయింటెనెన్స్, ఇతరాలన్నీ ఐవీఎఫ్ సెంటర్ వారే భరించేలా తీర్మాణించారు. ఈసీ సమావేశంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కొశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపల్లి దుర్గాప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ, యాంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ పొడిశెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, జనగాని ఆంజనేయులు, ఎండి నయీంపాషా, కమటం వేణుగోపాల్, కందుకూరి సంజీవ్, నన్నపనేని భరత్, మంచాల రాజు, బాలవారి విజయ్ పాల్గొన్నారు.

# తడిచిన ప్రతి గింజను కొంటాం..

**రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ**



**వరంగల్ వాయిస్, ములుగు :** రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ హామీ ఇచ్చారు. అదేవిధంగా తడిసిన ధాన్యాన్నిసైతం మద్దతు ధరకే కొనుగోలు చేస్తామన్నారు. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అదే విధంగా ఇక నుంచి పంటలకు ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లిస్తుందన్నారు. గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమది రైతు ప్రభుత్వమని, రైతన్నలకు అండగా ప్రభుత్వం ఉంటుందన్నారు. జిల్లాల్లో వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు.

# కాశిబుగ్గలో పండ్లు పంపిణీ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ లక్ష్మీగణపతి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో 33వ రోజు శనివారం బాలోజు శ్రీకాంతాచారి పురోహితులు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్సవాల సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్, కోశాధికారి దుస్సా కృష్ణ, గౌరవ సలహాదారుడు వంగరి రవి, కార్యవర్గ సభ్యుడు గాజుల రాజేష్, సభ్యులు కోట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీలింగ్ ఫ్యాన్స్ అందజేత



**వరంగల్ వాయిస్, వరంగల్ :** లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా ప్రతినిధి లయన్ డా.తాళ్ల రవి జన్మదినం సందర్భంగా శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో రామన్నపేటలోని నిరుపేదలకు సీలింగ్ ఫ్యాన్స్ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్. తాళ్ల రవి మాట్లాడుతూ, పేద ప్రజలకు లయన్స్ క్లబ్స్ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని, వారి జన్మదినం సందర్భంగా క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ మెంబర్స్ పాస్ట్ రీజియన్ చైర్మన్ డా.లక్ష్మి నారాయణ, అప్పరాజు రాజు, లయన్ మాడిశెట్టి నరహరి, గుండెటి రమణయ్య , దేవా శ్రీనివాస్, పోశాల సురేందర్, లయన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మత్స్యగిరి స్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని ఆరు శతాబ్దాలు చరిత్ర గలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి అధ్యయన తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాల కరపత్రాలను శనివారం దేవాలయ ఆవరణలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సామల భిక్షపతి ఆవిష్కరించారు. ఈ నెల 21 నుంచి 25 వరకు ఉత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి బొల్లోజు కృష్ణమూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** వైశాఖ శుద్ధ దశమి జగద్గురు శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331వ ఆరాధన మహోత్సవ సందర్భంగా తొర్రూరు మండల కేంద్రంలోని కంతాయపాలెం రోడ్డు పాటీ మీద శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి నిత్య కైంకర్యాలు, సుప్రభాత సేవ, మూలవిరాట్ లకు పంచామృత అభిషేకాలు, నూతన పట్టు వస్త్రాలు, ప్రత్యేక అలంకరణ పూజ కార్యక్రమాలు తీర్థాయనంగణాధిపతి పూజ, పుణ్యాహవాచనం, పంచ బ్రహ్మ అదిదేవత బ్రహ్మ కలశ స్థాపన ఆవాహన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. దీక్ష భక్తులకు ఇరుముడి కార్యక్రమంతో పాటు మంత్రపుష్ప సహిత మంగళహారతులతో నీరాజనం అనంతరం తీర్థప్రసాద వినియోగం ఆశీర్వచనం, ఇత్యాది కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. దేవస్థాన ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రామగిరి విక్రమ్ శర్మ ఆచార్యులచే కార్యక్రమాలు అత్యంత వైభవంగా చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆలయ నిర్వహణ శాశ్వత నిధి కమిటీ అధ్యక్షుడు కల్లూరి నాగేంద్ర చారి, ప్రధాన కార్యదర్శి తంగళ్లపల్లి పూర్ణాచారి, కోశాధికారి అలుగోజు చంద్రశేఖర ఆచారి, ఉపాధ్యక్షులు బోగోజు సదానంద ఆచారి, పబ్బోజు వెంకటాచారి, సహాయ కార్యదర్శులు అబ్బనపురి పూర్ణాచారి, రాగి శ్రీనివాసచారి, గజ్జెల వెంకటేశ్వర్లు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కల్లూరు కుశాల్, జిల్లా కార్యదర్శి చెన్నోజు విజయకుమార్, కల్లూరి శ్రీనివాసచారి, బుల్లోజు హరిమోహన్, ఆచారి రుద్రోజు, వీర బ్రహ్మచారి, ఇటికెలా రాంబాబు, రామగిరి భాస్కరాచారి, పూసాల భాస్కరాచారి, గ్రామ తదితర భక్తులు పాల్గొన్నారు.

# బీపీ పట్ల జాగ్రత్తలు అవసరం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** డాక్టర్. ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామన్నపేటలోని సొంత వైద్యశాలలో ప్రతి సంవత్సరం మే 17న హైపర్ టెన్షన్ (బీపీ) డేను పురస్కరించుకొని బీపీ పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా దాదాపు 70 మందికి శనివారం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ ఫ్యాక్టరీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మీ రక్తనాళాల్లో ఒత్తిడి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు హైపర్ టెన్షన్ అధిక రక్తపోటు వస్తుందని వివరించారు. ఈ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి తనపై సరైన దృష్టి పెట్టలేడు. అలాగే మైగ్రేన్ ముక్కు నుంచి రక్తస్రావం, అలసట, గందరగోళంగా ఉండడం, ఆలోచన సరిగా రాకుండా ఉండడం జరుగును. వీటిలో ఏ విధమైన విధానం కనబడిన వెంటనే డాక్టర్ సంప్రదించాలని, మనం అలాగే ముఖ్యంగా ఉప్పు తగ్గించడం వలన దీని నుంచి చాలా దూరంగా ఉండడానికి అవకాశం కలుగుతుందన్నారు. డాక్టర్ బీపీ గోలి రాసిన మందులు తూచా తప్పకుండా ప్రతిరోజు వేసుకోవాల్సిన అవసరం ఉంటుందని, లేకుంటే సైడ్ ఎఫెక్ట్స్ వల్ల పెరాలసిస్ రావడానికి అవకాశం ఉంటుందని, వివిధ అవయవాలపై ప్రభావం కూడా పడుతుందన్నారు. ఆర్గనైజర్ శ్రవణ్, కోఆర్డినేటర్ మోహన్, వారణాసి, శైలజ పాల్గొన్నారు.

# విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యార్థులలో శాంతి కుసుమాలను వికసింప చేయాలని, ప్రేమ, సహాయం, అభిమానం, మానవత్వం ఇలాంటి లక్షణాలను బాల్యం నుంచి పెంపొందిస్తూ ఈర్ష్య, ద్వేషాలకు దూరంగా ఉండేలా చూసుకోవాలని వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షుడు, కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ఆచార్య బానోతు సురేష్ లాల్ అన్నారు. శనివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్ లో సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన చిత్రకళా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపకుడు మహమ్మద్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే శాంతి పండుగ కార్యక్రమంలో ఈ పోటీలో విజేతలకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల మాట్లాడుతూ చిన్నారులను చిన్ననాటి నుంచి ప్రతి పోటీలో పాల్గొనేటట్లు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. సంస్థ పీఆర్ఓ నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో ఓపికతో చిన్నారులను పోటీలో పాల్గొనటానికి తీసుకువచ్చిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ, అకాడమీ ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించే ప్రతీ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. కవి గాయకుడు రవికుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. చిన్నారులతో పాటు వారి తల్లులు కూడా కొందరు సీనియర్ విభాగంలో ఈ పోటీలో పాల్గొన్నారు.

# బోర్ వెల్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ రాధికా రెడ్డి

**వరంగల్ వాయిస్, మడికొండ :** హనుమకొండ జిల్లా మడికొండ వడ్డెర సంఘం కాలనీలో స్థానిక ప్రజల మంచినీటీ అవసరాల కోసం శనివారం స్థానిక 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధిక నరోత్తం రెడ్డి, నూతన బోరువెల్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వడ్డెర సంఘం కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఈ సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో తన సొంత ఖర్చులతో సుమారు లక్ష





రూపాయలు వ్యయంతో రెండు బోర్లను వేయించానన్నారు. కాలనీ వాసులు, మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ అడిగిందే తడువుగా చెప్పిన ప్రతి సమస్యను పరిష్కరిస్తున్న కార్పొరేటర్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మెట్టురామలింగేశ్వర స్వామి, వడ్డెర కాంట్రాక్టు కో-ఆపరేటివ్ సొసైటీ సంఘం మడికొండ అధ్యక్షుడు పల్లపు యాదగిరి, పల్లపు రాజుకుమార్, పల్లపు కుమార్ రాజ్, పల్లపు అశోక్, కాలనీవాసులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

శనివారం 18, మే 2024
www.warangalvoice.net

# నాగారంలో వీరబ్రహ్మేంద్ర స్వామి తృతీయ ఆరాధన మహోత్సవం

## పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**వరంగల్ వాయిస్, పరకాల :** శ్రీ క్రోధి నామ సంవత్సర వైశాఖ శుద్ధి దశమి సందర్భంగా శనివారం పరకాల పట్టణంలోని నాగారం గ్రామంలో విశ్వ బ్రాహ్మణ సంఘం కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మం గారి (తృతీయ )ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఆరాధన పూజ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ





సందర్భంగా గ్రామ విశ్వ బ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ బ్రహ్మం గారి తృతీయ ఆరాధన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, గత మూడు సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విశ్వ బ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలి

## ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు కలదు, సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తుదారులు వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30 రోజులు ఇవ్వవలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచిన ఎలాంటి సమాచారం ఇవ్వటం లేదని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ అన్నారు. హైదరాబాద్ లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో సమాచార హక్కు చట్టం చంటి ముదిరాజ్ పాల్గొని మాట్లాడారు. సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ కూడా సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు నమిండ్ల హరీష్, అక్కెళ్లి పవన్ కళ్యాణ్, స్ఫూర్తి, సంధ్య, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద గట్టి నిఘా

## రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత కోసం నిరంతర గట్టి నిఘా ఏర్పాటు చేశామని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. సాధారణ తనిఖీలలో భాగంగా శనివారం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని లోక్ సభ ఎన్నికల ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూములను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, తదితర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి, వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, పోలీస్ ఎస్ఐ శ్రీకాంత్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చేనేత ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## సహకార సంఘాల ఎన్నికలను నిర్వహించాలి

### తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో ఉత్పత్తి చేసిన చేనేత వస్త్రాలన్నింటిని ప్రభుత్వం కొనుగోలు చేసి చేనేత పరిశ్రమను ఆదుకోవాలని, చేనేత సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లోక్ సభ ఎన్నికలు ముగిసినందున పాలనపై దృష్టి పెట్టాలన్నారు. నేతన్నలు నేసిన వస్త్రాలు సహకార సంఘాల దగ్గర మాస్టర్ వీవర్స్ దగ్గర నిలువలు ఉన్నందున వారు కార్మికులకు పనులు కల్పించలేకపోతున్నారని ఫలితంగా కార్మికులు పనులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ఆవస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. 11ఏండ్ల క్రితం చేనేత సహకార సంఘాల ఎన్నికలు జరిగాయని, గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలు నిర్వహించక సంఘాలను నిర్వీర్యంచేసిందన్నారు. సహకార వ్యవస్థను పటిష్టం చేసేందుకు తక్షణమే ఎన్నికలు జరపాలన్నారు. సహకార సంఘాల, నేతన్నల రుణాలుమాఫీ చేసి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. చేనేత మిత్ర, చేనేతకు చేయూత పథకాలు అమలు కాక కార్మికులు ఆందోళన చెందుతున్నందున ఆపథకాలు అమలుపరచాలన్నారు. ముఖ్యమంత్రి వాగ్దానం చేసిన "చేనేత భరోసా" పథకానికి సంబంధించిన విధివిధానాలు రూపొందించి నేతన్నల జీవితాలలో వెలుగులు నింపాలన్నారు. కార్మికులకు నూతన ఆధునీకరణ మగ్గాలను అందించాలని, ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయల ముద్ర లోన్స్ ఇవ్వాలని, జీవిత బీమా 10 లక్షలకు పెంచుతూ 75 సంవత్సరాల వయసు వరకు ఇవ్వాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని నేతన్నల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి కళ్యాణం



వరంగల్ వాయిస్, చిల్పూర్ : శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానం చిల్పూర్ గ్రామంలో స్వామి వారి కళ్యాణం అర్చకులు వేదమంత్రోచరణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు కళ్యాణాన్ని కన్నుల పండుగగా తిలకించారు. వివిధ గ్రామాల నుంచి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ స్వామివారి కళ్యాణానంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీ ప్రసన్న, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ధర్మసాగర్ కు చెందిన తిరునగిరి హరినాథ్ -శ్రీనిధి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు.

# తీన్మార్ మల్లన్న గెలుపునకు కృషి చేయాలి



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని లక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మే 27న జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. వర్ధన్నపేట మండల పరిధిలో 1777 పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, ప్రతి ఓటరును కలిసి మేధావి వర్గం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాల్సిన అవసరం ఉందని వారిని కోరాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే నిరుద్యోగ యువతకు, ఉద్యోగులకు అన్ని విధాలుగా న్యాయం చేకూరుతుందన్నారు. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ మల్లన్న ఉంటాడు కాబట్టి, అందరికి న్యాయం జరగాలంటే ఈ ఎన్నికల్లో మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మల్లన్న గెలుపు ఖాయం అయిపోయిందని, కేవలం ఇప్పుడు భారీ మెజారిటీ కోసమే ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అక్రమ కేసులు బనాయించి, జైలుకు పంపిన కూడా ప్రభుత్వ అవినీతి ఆరాచకాలను వెలికి తీసి ప్రజల ముందు ఎండగట్టిన ప్రశ్నించే గొంతుక ఏదైనా ఉందంటే అది తీన్మార్ మల్లన్న మాత్రమేనని అన్నారు.

# పరకాల నియోజకవర్గ సన్నాహక సమావేశం



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా దామెర మండలంలోని ఏ.ఎన్.ఆర్.గార్డెన్స్ లో బీఆర్ఎస్ పార్టీ పరకాల నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, వరంగల్ ఎంపీ అభ్యర్థి డా.సుధీర్ కుమార్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ పట్టభద్రులు, బీఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, ఓటర్లు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతును గెలిపించండి

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయ మైదానంలో బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి వాకర్స్ ను తమ మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేయాలని అభ్యర్థించారు. ఈ సంధ్బంగా రాకేష్ రెడ్డి కాకతీయ యూనివర్సిటీ వాకర్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ పదవున్నా లేకున్నా ప్రజల కోసం పరితపిస్తూ, మీ కోసం అలుపెరగని పోరాటం చెయ్యడానికి కంకనబద్ధుడైన, ప్రశ్నించే గొంతుకగా, పనిచేసే వ్యక్తిగా పట్టభద్రుల ప్రతినిధిగా సమస్యల కోసం పనిచేస్తానని ఆయన అన్నారు. నివర్సిటి విద్యార్థుల సమస్యల పట్ల, నిరుద్యోగుల సమస్యల పట్ల కొట్లాడుతానని తెలిపారు. బిట్స్ పిలాని లాంటి ప్రతిష్మాత్మకమైన యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదివిన నాలాంటి విద్యావేత్తను ప్రజలు తప్పకుండా శాసన మండలికి పంపుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి సీరియల్ నెంబర్ 3 పై మీ అమూల్యమైన మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర సీనియర్ నాయకులు డా.పాలమాకుల కొమురయ్య, కేయూ ఇంచార్జి జెట్టి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# డీబీఎం 59 కేనాల్ కాల్వ దారి నాదే

## రైతులపై పీఎస్ఆర్ స్కూల్ చైర్మన్ దౌర్జన్యం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** డీబీఎం 59 కెనాల్ కాల్వ కుడివైపునా భాషనబోయిన మల్లయ్య, చిన్న కొమురయ్య, పెద్ద కొమురయ్య, వెంకన్న, శ్రీశైల పొలాలు వైపు ఉన్న కాల్వ దారి నుంచి రైతులను తమ పంట పొలాల దగ్గరికు వెళ్లకుండా కాల్వదారిని జేసీబీతో గుంతలు తీసి అటువైపున ఉన్న రైతులు పొలం పనులు చేసుకునేందుకు వెళుతున్న క్రమంలో జేసీబీతో దారి పొడవునా గుంతలు తీసి వెళ్ళ వద్దని ఇబ్బందులు పెడుతున్నారు. ఈ దారి నాది అంటూ దీని నుంచి ఎవరు నడవద్దని పీఎస్ఆర్ స్కూలు చైర్మన్ సోమేశ్వరరావు రైతుల పై దాడులు చేసేందుకు కూడా సిద్ధమవుతున్నాడు. గతంలో పలుమార్లు పీఎస్ఆర్ స్కూలు డీబీఎం 59 కెనాల్ కాల్వ ఆక్రమణకు గురైంది. కానీ, ప్రభుత్వ అధికారులు స్కూలు ముఖదారం కెనాల్ కాల్వం పై ఉన్నదని సర్వే చేసి ప్రకటించడం జరిగింది. దానిని తొలగించకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని, తమ వైపున వెళ్లే దారికి పొలాలకు వెళ్తుంటే మమ్ముల భయభ్రాంతులకు గురిచేస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీనిపై గతంలో అధికారులు పీఎస్ఆర్ స్కూలు చైర్మన్ పొనుగోటి సోమేశ్వరావును మందలించి రైతులను ఇబ్బంది పెట్టొద్దని చెప్పనప్పటికీ తన వైఖరి మార్చుకోకుండా అదే పనిగా రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. పొనుగోటి సోమేశ్వరావుపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా రైతులు కోరుతున్నారు.



# ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించిన ఏకు చిరంజీవి




**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని అంబేద్కర్ రాజిపేట కాలనీలో సాధారణ కుటుంబానికి చెందిన ఏకు చిరంజీవి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించారు. ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కాలనే ఆలోచనను తన లక్ష్యంగా పెట్టుకుని మే 9, 2024 నేపాల్ దేశంలో అడుగుపెట్టి, మే 10 నుంచి కాలి నడకన ఎన్నో క్లిష్టమైన పర్వతాలు అధిరోహిస్తూ, ఎంతో కష్టమైన దారుల్లో పయనిస్తూ, ఎన్నో ఆటంకాలు ఎదురైనా, గాలిలో ఆక్సిజన్ శాతం తగ్గిపోయి తన శరీరం సహకరించకపోయినా, తన మోకాలికి కలిగిన గాయంతో నడవలేని స్థితిలో కూడా, మొక్కవోని పట్టుదలతో కేవలం 8 రోజుల్లోనే నేపాల్ దేశ కాలమాన ప్రకారం మే 17న ఉదయం 11:55 గంటలకు ప్రపంచంలోనే ఎత్తైన శిఖరం ఎవరెస్ట్ బేస్ క్యాంపును అధిరోహించారు. ప్రపంచ చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా ఎవరెస్ట్ శిఖరం బేస్ క్యాంప్ మీద సముద్ర మట్టానికి 17598 అడుగుల (5364 మీటర్ల) ఎత్తులో తెలంగాణ తల్లి చిత్రపటాన్ని ఆవిష్కరించి, ఇంతవరకు ఎవరు సాధించలేని ఘనత సాధించిన మొదటివ్యక్తిగా నిలిచాడు. అదే విధంగా భరతమాత చిత్ర పటంతో పాటు, భారతదేశ మువ్వన్నెల జెండా రెపరెపలాడించి, తనకి ఎంతో ఇష్టమైన భారత దేశ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్, స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ చిత్రపటాలను ఆవిష్కరించి ప్రపంచ నలుమూలల దేశ ఔన్నత్యాన్ని ఘనంగా చాటి చెప్పారు. భారత దేశంలోని అన్నికులాలు, అన్ని మతాలు సమానమేనని నినదించి, కాలి నడకన 130 కిలో మీటర్లు, 14 రోజుల పాటు సాగిన ఈ సాహస ప్రయాణాన్ని త్వరలోనే ముగించుకుని విజయగర్వంతో మన దేశానికి తిరిగి రాబోతున్నాడు. ఇంతకుముందు 2022 సంవత్సరం భారతదేశంలోని ఉత్తరాఖండ్ కేదార్ కంఠ పర్వతం మీద 13500 అడుగుల ఎత్తులో తెలంగాణ తల్లి చిత్ర పటాన్ని ఆవిష్కరించి నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ లో తన పేరును నమోదు చేసిన ఘనత కుడా చిరంజీవి పేరిట ఉంది. ఈ సందర్భంగా తెలంగాణ కీర్తిని గొప్పగా చాటి చెప్పినందుకు తెలంగాణ ప్రజానీకం చిరంజీవిని అభినందిస్తూ ఇలాంటి సాహస ఘనతలు మరెన్నో సాధించాలని పరకాలకు మంచి పేరును తేవాలని పరకాల పట్టణ ప్రజలు, కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా చిరంజీవిని అభినందించారు.

# పూడికతీత పనులు వేగవంతంగా పూర్తి చేయండి

## బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నాలాల్లో పూడికతీత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. జీడబ్ల్యూఎంసీ పరిధిలోని హనుమకొండ ప్రాంతంలో కొనసాగుతున్న డీసిల్టింగ్ పనుల పురోగతిని శనివారం కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కాకతీయ డిగ్రీ కళాశాల సమీపంలో, హంటర్ రోడ్ జూ పార్క్ ఎదురుగా, నంది హిల్స్ ఏరియా జూలై వాడ ఎస్టీ హాస్టల్, దర్గా ఖాజీపేట రైల్వే ట్రాక్ వెంబడి, అంబేద్కర్ భవన్ సమీపంలో ప్రెసిడెన్సీ స్కూల్ వద్ద గల నాలా, గుండ్ల సింగారం,





ప్రాంతాల్లో నాలాల్లో డీసిల్టింగ్ తో పాటు పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా వారం రోజులలో డ్రైన్లు నాలాల్లో డీసిల్టింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, వర్షాలు కురిసే క్రమంలో వరద నీటికి ఆటంకాలు లేకుండా సక్రమంగా ప్రవాహం కొనసాగేలా చూడాలని, ప్రస్తుతం కొనసాగుతున్న డీసిల్టింగ్ పనులు పక్కాగా జరిగితే క్షేత్ర స్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ కృష్ణారావు, సీఎంహెచ్ఓ డా.రాజేష్, ఈఈ రాజయ్య, డీఈలు రవికుమార్, సంతోష్ బాబు, శివానంద్, అజ్మీరా శ్రీకాంత్, ఏఈలు హరికుమార్, మేనక, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, సానిటరీ ఇన్ స్పెక్టర్లు అనిల్, కరుణాకర్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న అధికారులు

## ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శరత్




వరంగల్ వాయిస్, వరంగల్ : కార్పొరేట్ విద్యాసంస్థలకు అధికారులు కొమ్ము కాస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ అన్నారు. వరంగల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం శివనగర్ ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ఈ మోటం శివ కుమార్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ మాట్లా డుతూ విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే గ్రామాలలో టెక్నో, డీజీ పేర్ల మీద పాఠశాల కళాశాల ఫ్లెక్సీలను గ్రామాల్లో విచ్చలవిడిగా కట్టేస్తూ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కళాశాలల, పాఠశాల మీద విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటున్నారు. అంతేకాకుండా, వరంగల్ నగరంలో పలు ప్రైవేట్ కళాశాలకు పర్మి షన్లు, ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా ప్రైవేట్ పాఠశాలలు ఆ కళాశాలలో పేర్ల మీద ఫ్లెక్సీలు కట్టి విద్యార్థులను మోసం చేసే విధంగా చూస్తున్నారని, ఈ విషయంపై విద్యాశాఖ అధికారులకు చెప్పినా కూడా స్పందన లేదని ఆరోపించారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని పర్మిషన్ లేని విద్యాసంస్థలకు నోటీసులు ఇష్యూ చేసి తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖిల్లా వరంగల్ మండల కమిటీ నాయకులు ఎం.సంతోషం, అభిరామ ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా అభివృద్ధి చేయండి



**వరంగల్ వాయిస్, నడికూడ :** వెంకటేశ్వర్ల పల్లె నుంచి మర్రిపల్లి గూడెం వరకు గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంకటేశ్వర్ల పల్లె నుంచి మర్రిపల్లి గూడెం వరకు, నార్లాపూర్ బ్రిడ్జి నుంచి వెంకటేశ్వర్ల పల్లె బస్టాండ్ వరకు, వెంకటేశ్వర్ల పల్లె నుంచి నరసింగాపూర్ వరకు గల రోడ్లను డబుల్ రోడ్లుగా మంజూరు చేశారు. ఈ రోడ్లకు టెండర్లు పూర్తైన ఇప్పటివరకు కూడా రోడ్డు వర్క్ కు ప్రారంభం కాలేదు. వెంకటేశ్వర్ల పల్లె వెన్నెముక లాంటి హనుమకొండ టు బంగ్లా పల్లె ఆర్టీసి బస్సులు వరంగల్ వన్ డిపో వారు బంద్ చేశారు. దీంతో బస్సులు నడవక ఐదు గ్రామాల ప్రజలు మర్రిపల్లి, వెంకటేశ్వర్ల పల్లె, నర్సింగాపూర్, వేములపల్లి, బంగ్లాపల్లి, గుడి పహాడ్, మెట్టిపెల్లి గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని రోడ్లను తక్షణమే పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిర్మించవలసిందిగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి వంగ లక్ష్మీ రవీందర్, గ్రామ ఎంపీటీసీ ఎరుకల లింగయ్య, గ్రామ మాజీ ఉపసర్పంచి కొడారి స్వప్న రవీందర్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి పాక రవీందర్, కోశాధికారి మందోటి రాజు, మాజీ వార్డు సభ్యులు ఎండీ భాష మియా, పెగడ రమేష్, గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, చెరుకుపల్లి రామిరెడ్డి, మహమ్మద్ రజాక్, మహమ్మద్ సోయల్, పోచంపల్లి దయానంద రెడ్డి, పెగడ నిఖిల్, ప్రస్తుత ఎమ్మెల్యేను ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్లు వేయించాలని, గ్రామ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పనిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని కోరారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా ములుగు రోడ్డులో గల వాసవి మాత దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఉదయం 6 గంటలకు అమ్మవారికి 108 కళాశాలతో అభిషేకం చేశారు. అనంతరం మహిళామణులచే శ్రీ లలితా సహస్ర పారాయణం, కుంకుమ పూజలు నిర్వహించారు. దేవాలయం పక్షాన అనంతరం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు ఆధ్వర్యంలో పెనుగొండ శ్రీ వాసవి మాత దర్శనానికి వెళ్లి వచ్చిన 1500 మందికి వాసవి రత్న అవార్డుతో సత్కారం చేశారు. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోనుపునూరి వీరన్న దేవాలయం చైర్మన్ తాటికొండ సత్యనారాయణ, వాసవి మాత దర్శన్ ప్రోగ్రామ్ కన్వీనర్లు మల్యాల వీర మల్లయ్య, అంచురి శ్రీనివాస్, గన్ను సంపత్ కుమార్, కంభంపాటి రమణయ్య, గాదే వాసుదేవ్, బోనగిరి రాజన్న, మహిళా మణులు లావణ్య, ప్రవీణ, రమాదేవి, శ్రీలత, మంజుల, మౌనిక, పూజ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

## టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జూన్ 9న జరగనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని టీఎస్ పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి ఆదేశించారు. గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు సంబంధించిన ఏర్పాట్లపై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు సీపీలు, ఎస్పీలు, డీసీపీలతో టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా కలెక్టర్లు ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, ఈ మేరకు సీసీ కెమెరాలు అమర్చాలని సూచించారు. సెల్ ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. కలెక్టర్లు పోలీస్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆయా పరీక్ష కేంద్రంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను ఆయా పోలీస్ హెడ్ క్వార్టర్లలో తగిన బందోబస్తు మధ్య ఉంచాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు వాటిని జాగ్రత్తగా తీసుకెళ్లాలని, పరీక్ష కంటే ముందు తగిన సమయంలో చేరేలా చూడాలని సూచించారు. జూన్ 9న 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని, అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అభ్యర్థులు ఇన్విజిలేటర్లు సెల్ ఫోన్లు తీసుకెళ్లకుండా ప్రత్యేక దృష్టి సారించాలని వివరించారు. పరీక్షకు ఒకరోజు ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రాన్ని సందర్శించాలని పరీక్ష కేంద్రాల్లో కిటికీల వద్ద తగిన భద్రత సిబ్బందిని ఉంచాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రహరీ గోడల వెంట చుట్టూరా తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలకు సంబంధించి ఎలాంటి మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజీ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. జూన్ 22న హైదరాబాద్లో బయోమెట్రిక్ పోలీస్ ఆఫీసర్లు, పోలీస్ నోడల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. రీజినల్ కోఆర్డినేటర్స్ చీఫ్ సూపరిండెంట్లు పరీక్ష ముగిసే సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని పలు జాగ్రత్తలపై అధికారులకు టీఎస్ పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని 12 కేంద్రాలలో మొత్తం 4,412 మంది అభ్యర్థులు పరీక్ష రాయనుండగా అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు ఎల్.అలివేలు, నరసింహారావు, ఆర్సీఓ శ్రీనివాస రావు, ఇంటర్మీడియేట్ అధికారి ఎస్.సత్యనారాయణ, డి.ఎం.హెచ్.ఓ కళావతి భాయి ఎస్పీడీసీఎల్ అధికారి నరేష్, ఆర్టీసీ డీఎం శివప్రసాద్, తొర్రూరు తహసీల్దార్ వినోద్, పోస్టల్ శాఖ అధికారులు, కలెక్టరేట్ పరీక్షల విభాగం పర్యవేక్షకులు భద్రకాళి, సిబ్బంది అనురాధ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం



**వరంగల్ వాయిస్, నడికూడ :** వైశాఖమాసం దశమి శనివారం శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి - గోవిందాంబల ఆరాధన, వివాహ మహోత్సవం నడికూడ మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పురోహితులు కడివెండి ప్రశాంత్ చారి, బండ్లోజు రమేష్ చారి లచే వైభవంగా శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి - గోవిందాంబల కళ్యాణ మహోత్స వైభవోపేతంగా కనులవిందుగా జరిపించారు. స్వామి వారు అభిజిత్ లగ్నమున అమ్మవారి మెడలో మంగళసూత్రం కట్టడం జరిగింది. ఉదయం నుంచి గణపతి పూజ, పూజ మండప ఆరాధన, రుద్ర హోమం, లక్ష్మి గణపతి హోమం, నవగ్రహ హోమం, పూర్ణా హుతి మహా నివేదన, అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్వామివారి రథాన్ని సాయంత్రం గ్రామంలోని వీధులలో ఊరేగింపు నిర్వహించి, భక్తులు మంగళ హారతులు అందుకుని తిరిగి స్వామి వారు ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్య క్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి, గౌరవ అధ్యక్షుడు బెజ్జంకి వెంకటయ్య చారి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి, ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి, ప్రధాన కార్యదర్శి బండ్ల రాజు చారి, సంఘం నాయకులు కడివెండి రంగయ్య చారి, సుదర్శన్ చారి, భిక్షపతి చారి, కృష్ణమూర్తి చారి, క్రిష్ణాది సాంబయ్య చారి, ఎలకంటి ప్రభాకర్ చారి, కనుకుల రవీందర్ చారి, సత్యం చారి, రాజు చారి, బండ్ల రమణా చారి, మహిళా భక్తులు, కుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈ నెల 24 నుంచి 30 వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత, పర్యవేక్షణ ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరీక్షల నిర్వహణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో మూడు కిలోమీటర్ల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు. టీఎస్పీఎస్సీ గ్రూప్-1 పరీక్షను జిల్లాలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు . జూన్ 9న నిర్వహించే ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదన్నారు. పరిక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఉంటుందన్నారు. 22,665మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరువుతున్నారని, 45 కేంద్రాలలో ఈ పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సరైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, డీసీపీ రవీందర్, ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె. నారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి గోపాల్, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే పరమౌషధం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర్



**వరంగల్ వాయిస్, మానుకోట :** పర్యావరణ పరిరక్షణ పరమౌషధమని, ప్రతి మనిషి సామాజిక బాధ్యతగా చెట్లను నాటి పోషించాలని, లేకుంటే సహారా ఎడారి వలె భూగోళం కూడా కొన్ని సంవత్సరాల తర్వాత గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో అత్యంత ఉష్ణ ఎడారిలా మారే ప్రమాదం ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. చంద్రశేఖర్ తెలిపారు. శనివారం నాడు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "నీడ కోసమా..... ప్రతి ఒక్కరూ తమ బండి పార్కింగ్ కై చెట్లు నీడ కోసం చూసే వారే...కానీ... ఆ నీడ ఎలా వస్తుందనీ ఆలోచించరా...?... ఒక్క క్షణం ఆలోచిద్దాం- అడుగు ముందుకు వేద్దాం... మొక్కల్ని నాటుదాం-పర్యావరణాన్ని కాపాడుదాం అని వ్రాసిన ఇనుప పలకాలను ఆవిష్కరించి, జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న చెట్టుకు కట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ పరికిపండ్ల అశోక్ చేపడుతున్న అనేక సృజనాత్మక సామాజిక సేవా కార్యక్రమాలు అభినందించదగ్గవని తెలిపారు. ఆరోగ్య మిత్ర వ్యవస్థాపకులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ పర్యావరణం పట్ల ప్రజలను చైతన్యం చేసే క్రమంలో ప్రతి చెట్టుకు ఇనుప పలకాలను కట్టించే విధంగా 300 ప్లేట్లను తయారు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి తిరుపతి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటస్వామి, గవర్నమెంట్ ప్లీడర్ కొంపల్లి వెంకటయ్య, అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ ఆనంద్, డీఎల్.ఎస్.ఏ, ప్రతినిధులు నాగేశ్వరరావు, యాదగిరిలతో పాటు లాయర్లు, కోర్టు సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన వెంకటాపూర్ మండల కేంద్రంలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈ సంఘటన సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటాపూర్ గ్రామానికి చెందిన దేశిని రాజు గౌడ్ శనివారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు నుంచి జారీ కింద పడ్డాడు. విషయం గమనించిన తోటి గీత కార్మికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతోపాటు తీవ్రంగా గాయపడిన రాజును చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. తాడిచెట్టు పై నుంచి పడి తీవ్రంగా గాయపడిన దేశిని రాజు గౌడ్ ను ప్రభుత్వం ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం నాయకులు, వెంకటాపూర్ గ్రామస్తులు కోరుతున్నారు.

# అంకుషాపూర్ రైస్ మిల్‌పై చర్యలు తీసుకోవాలి



**వరంగల్ వాయిస్. కాటారం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం అంకుషాపూర్ రైస్ మిల్ పై చర్యలు తీసుకోవాలని డీఎం రాఘవేంద్ర ఎదుట దామరకుంట గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అన్నపూర్ణ మాక్స్ సెంటర్ నిర్వాకులు, రైస్ మిల్లు యాజమాన్యం కుమ్మక్కై రైతులను నష్టపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని గ్రామ ప్రజలు రైతులు డిమాండ్ చేశారు. స్వచ్ఛందంగా ఒక 40 బస్తాకు ఒక కేజీ ధాన్యం ఇచ్చిన ప్రతి లారీకి నాలుగు క్వింటాల ధాన్యం కట్ చేస్తున్నారని డీఎం రాఘవేంద్రకు రైతులు తమ ఆవేదన తెలిపారు. మెట్రాలజీ డిపార్ట్మెంట్ కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎంసీ కాంటాలు నాణ్యమైనవీ కాకపోవడంతో ప్రతి లారీ తూకంలో వ్యత్యాసం వస్తుందని డీఎంకు వివరించారు. ఈ విషయం తెలపడంతో రైతులు మిల్లు యాజమాన్యం, అన్నపూర్ణ మ్యాక్స్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కుమ్మక్కై రైతులను నష్టపరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . పది లారీల ధాన్యం తూకంలో వ్యత్యాసం సంబంధించిన పత్రాలు డీఎంకు రైతులు చూపించారు. నష్టపోయిన రైతులకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని డీఎం రాఘవేంద్ర రైతులకు భరోసా కల్పించారు.

# కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో తారల తళుక్కులు

### క్యాట్ వాక్‌తో ఆకట్టుకున్న ఐశ్వర్య..ఊర్వశి రౌతాల





అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ఫ్రాన్స్‌లో జరిగే కేన్స్‌కు ప్రత్యేకత ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎందరో సినీ తారలు ఈ కార్యక్రమంలో పాల్గొని రెడ్ కార్పెట్‌పై సందడి చేస్తుంటారు. ప్రస్తుతం 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతోంది. ఈ వేడుకల్లో బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్స్ సందడి చేస్తున్నారు. కేన్స్ ఫిలం ఫిస్టివల్‌లో మన తారలు తళుక్కుమన్నారు. ఇద్దరు తారలు తమ అందాల ఆరబోతతో ఆకట్టుకున్నారు. ఇందులో మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్ తళుక్కుమన్నది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆ బ్యూటీ క్యాట్‌వాక్ చేసింది. మెగాలోపోలిస్ ఫిల్మ్ కోసం ఆమె రెడ్‌కార్పెట్‌పై జిగేల్మన్నది. ఫాల్గుణి అండ్ షేన్ పీకాక్ డిజైనర్లు రూపొందించిన బ్లాక్ గౌన్‌లో ఐశ్వర్య దర్శనమిచ్చింది. గత రెండు దశాబ్దాల నుంచి కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య.. ఫిల్మ్ లవర్స్‌ను థ్రిల్ చేస్తూనే ఉన్నది. త్రీడీ మెటాలిక్ ఎలిమెంట్స్ ఉన్న మోనోక్రోమ్ గౌన్‌లో ఐశ్వర్య కనిపించారు. అయితే ఐశ్వర్య కుడి చేతికి ఇటీవల గాయమైంది. అయితే ఏ కారణం చేత ఆమెకు గాయమైందో తెలియదు. కానీ చేతి కట్టుతోనే ఆమె క్యాట్‌వాక్‌లో పాల్గొన్నది. ఐశ్వర్య కూతురు ఆరాధ్య కూడా ఫిల్మ్ ఫెస్టివల్‌లో కనిపించింది. కియారా అద్వానీ, సోభితా దూళిపాళ, ఆదితి రావు హైదరీతో పాటు ఇతర బాలీవుడ్ నటీనటులు కేన్స్‌లో దర్శనమిచ్చారు. 77వ కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య క్యాట్‌వాక్‌లో పాల్గొనడం ఇది 21వసారి. ఐశ్వర్య రాయ్ బచ్చన్ రెడ్ కార్పెట్‌పై క్యాట్ వాక్‌తో ఆకట్టుకోగా.. తాజాగా మరో నటి ఊర్వశి రౌతేలా సైతం సందడి చేసింది. కస్టమ్ మేడ్ గౌనులో హొయలు పోతూ అందరినీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఊర్వశి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఏడాది కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఐశ్వర్య తన కూతురు ఆరాధ్యతో కలిసి పాల్గొనింది. కియారా అద్వానీ, సోభితా దూళిపాళ, ఆదితి రావు హైదరీతో పాటు ఇతర బాలీవుడ్ నటీనటులు కేన్స్‌లో దర్శనమివ్వనున్నారు.

# ప్రభాస్ పోస్ట్‌పై అభిమానుల తర్జనభర్జలు

### ఆ ప్రత్యేక వ్యక్తి ఎవరంటూ నెటిజన్ల ఆసక్తి

టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్ పెట్టిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. చాలా అరుదుగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. దీంతో అది టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ’డార్లింగ్స్.. ఎట్టకేలకు మన జీవితంలోకి ఓ ప్రత్యేక వ్యక్తి రాబోతున్నారు. వెయిట్ చేయండి’ అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో చెప్పిన ప్రత్యేక వ్యక్తి ఎవరంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దానికి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఫ్యాన్స్ ఎక్స్‌లో షేర్ చేస్తున్నారు. ఆయన నటిస్తోన్న ’కల్కి’ సినిమాలో కమల్ హాసన్ లుక్ రిలీజ్ చేయనున్నట్లు టాక్. ఈ సినిమా ప్రమోషన్స్ కోసమే ఈ పోస్ట్ పెట్టినట్లు సమాచారం. తనకు కమల్ హాసన్ అంటే ఎంత ఇష్టమో ప్రభాస్ ఇప్పటికీ చాలా సార్లు చెప్పారు. ఆయన ఈ సినిమాలో భాగమైనట్లు వెల్లడించినప్పుడు కూడా ఆనందంతో పోస్ట్ పెట్టారు.. ‘నా హృదయంలో శాశ్వతంగా నిలిచిపోయే క్షణం. కమల్ హాసన్ లాంటి లెజెండరీ నటుడితో కలిసి పనిచేయడం నాకు దక్కిన గౌరవంగా, అదృష్టంగా భావిస్తున్నా‘ అని అన్నారు. ఇప్పుడు కూడా ఆయన కోసమే ప్రభాస్ ఈ పోస్ట్ పెట్టినట్లు అర్థమవుతోంది. మరికొందరు మాత్రం ఆయన పెళ్లి గురించి పెట్టారని చర్చించు కుంటున్నారు. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రానున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లరే ’కల్కి 2898 ఏడీ. ఇందులో కమల్‌హాసన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. ప్రభాస్‌కు జోడీగా దీపిక పదుకొణె నటిస్తుండగా పశుపతి, దిశాపటానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.



# తెలంగాణ నేపథ్యంలో.. లగ్గం



టాలీవుడ్ యువ నటులు సాయిరోనక్, ప్రగ్యా నగ్రా జంటగా నటిస్తున్న చిత్రం ’లగ్గం’. పెళ్లి నేపథ్యంలో తెలుగు సంప్రదాయాలను కళ్లకు కడుతూ తెరకెక్కెతున్న ఈ సినిమాకు రమేశ్ చెప్పాల దర్శకత్వం వహిస్తుండగా.. నటకిరిటి రాజేంద్రప్రసాద్ చాలా రోజుల తర్వాత కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే తాజాగా ఈ మూవీ డబ్బింగ్ పనులు మొదలుపెట్టినట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. రాజేంద్రప్రసాద్ తన పాత్రకు డబ్బింగ్ చెబుతున్న ఫొటోను ఎక్స్ వేదికగా పంచుకుంది. ఈ సినిమాపై దర్శకుడు మాట్లాడుతూ.. పెళ్లి తాలూకు ఆటపాటలు, మర్యాదలు, భావోద్వేగాలతో సాగుతుంది. తెలంగాణ నేపథ్యంలో చక్కటి ప్రేమకథగా అలరిస్తుంది’ అన్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాలో రోహిణి, సప్తగిరి, ఎల్బీ శ్రీరామ్, రఘుబాబు ముఖ్య పాత్రలు పోషిస్తుండగా.. వేణుగోపాల్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరా: బాల్‌రెడ్డి, సంగీతం: చరణ్ అర్జున్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: రమేష్ చెప్పాల.

# ఎమ్మెల్సీ వేతనమంతా.. విద్యార్థి, నిరుద్యోగ సంక్షేమానికే

**ప్రతీ గ్రాడ్యుయేట్ గల్లా ఎగురవేసేలా వ్యవహరిస్తా**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి**




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నన్ను ఆదరించి మండలికి పంపితే ఎమ్మెల్సీగా కొనసాగినన్ని రోజులు తన పూర్తి వేతనాన్ని విద్యార్థి, నిరుద్యోగ సంక్షేమానికే ఖర్చు చేస్తానని బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి హామీ ఇచ్చారు. హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ఆధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి విద్యార్థి, నిరుద్యోగ సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని ప్రకటించారు. జాబ్ మేళా ఏర్పాటు చేసి ఒకే విడతలో ఆరు వందల పైచిలుకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించానన్నారు. తనను గెలిపిస్తే ప్రతీ గ్రాడ్యుయేట్ గల్లా ఎగురవేసుకునేలా వ్యవహరిస్తానన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ఎమ్మెల్సీ పదవికే వన్నె తెస్తానన్నారు. ప్రభుత్వం మెడలు వంచి జీఓ 46 ను రద్దు చేయిస్తానని, అవసరమైతే సభను స్తంభింపజేస్తానని ప్రకటించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానమైన వరంగల్-ఖమ్మం-నల్గొండ ప్రాంతంలో 34 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా అందులో 32మంది తనకు సంపూర్ణ సహకారం అందిస్తున్నారన్నారు. ఒకరిద్దరు వారి వ్యక్తి గత పనులపై ఇటీవల జరిగిన సమావేశానికి హాజరు కాలేదన్నారు. దీంతో ఏదో జరిగిపోయిందన్న ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షం కూడా బలంగా ఉంటేనే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుందని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీలను అమలు చేయాలంటే ప్రశ్నించే గొంతుకను మండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. చైతన్యవంతులైన ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రులంతా తనకు మొదటి ప్రాధాన్యం ఓటు వేసి గెలిపించాలన్నారు. తను సమస్యలను ప్రశ్నించడంతో పాటు పరిష్కారం కోసం కూడా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాల్లోకి వచ్చినప్పటినుంచి నిరుద్యోగ సమస్యలపైనే ఎక్కువగా మాట్లాడిన విషయాన్ని మరిచిపోవద్దన్నారు. కోచింగ్ సెంటర్ లలో ఫీజు కట్టలేకపోతున్న విద్యార్థి, నిరుద్యోగులకు రాకేశ్ రెడ్డి ఈ-క్లాసెస్ ఆప్ ద్వారా ఉచితంగా కోచింగ్ అందిస్తున్నామన్నారు. తెలంగాణలోని ప్రతీ సమస్యపై తనకు సంపూర్ణమైన అవగాన ఉందన్నారు. ఏ సమస్యను ఎలా పరిష్కరించాలో కూడా తనకు తెలుసన్నారు. శాసన సభ ఎన్నికల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి జీవో నెంబర్ 46 బాధితులకు న్యాయం చేస్తామని చెప్పి, ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా పట్టించుకోడం లేదని విమర్శించారు. జీవో 46 బాధితుల పక్షాన నిలబడి కొట్లాడుతానంటూ హామీ ఇచ్చారు.

### ఓటుతో బుద్ధి చెప్పాలి..

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యే పోటీ నెలకొందని రాకేశ్ రెడ్డి వెల్లడించారు. అయితే రైతు బంధు అడిగితే రైతులను చెప్పుతో కొడతానన్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. రైతుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడిన అలాంటి వ్యక్తికి రైతు బిడ్డలు, పట్టభద్రులు సహకరించొద్దన్నారు. వరంగల్ జర్నలిస్టులు తనను ఇక్కడిదాకా తీసుకొచ్చారని, రాష్ట్ర స్థాయి నాయకుడిగా నిలబెట్టారని కొనియాడారు. మీ సహకారం ఉంటే మండలిలో మీ ప్రతినిధిగా అడుగు పెట్టి మీ గౌరవాన్ని కాపడుతానంటూ హామీ ఇచ్చారు. నాకు రాజకీయ పునర్జన్మ ఇచ్చిన బీఆర్ ఎస్ పార్టీ రుణం తీర్చుకుంటానని, ఎమ్మెల్సీగా గెలిచి కేసీఆర్ కు బహుమతిగా ఇస్తానని రాకేష్ రెడ్డి ప్రకటించారు.

# ప్రసన్నాజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



శ్రీ హనుమద్గిరి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు ఆరుట్ల రామాచారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఐదు గంటలకు పంచామృత అభిషేకం, చందన సేవ నిర్వహించారు. సపోటా పండ్ల అలంకరణ, వడ మాల అలంకరణ, అర్చన గోత్రం నామార్చన ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు భజన కార్యక్రమం నిర్వహించి తదుపరి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ అధ్యక్షులు గందె కృష్ణ, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్, కరు దశరథ్ కుమార్, మాదాసు మొగులయ్య, గంధ్రతి సుధాకర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

– వరంగల్ వాయిస్, హనుమకొండ




# 9వ రోజుకు చేరిన బ్రహ్మోత్సవాలు

**ఉభయ దాతలుగా వ్యవహరించిన గౌడ కులస్తులు**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు శనివారం 9వ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం నిత్యాహ్నికం, తర్వాత వసంతోత్సవం నిర్వహించారు. ఉదయం చతురంత సేవ సాయంకాలం విమానక సేవ (సర్వభూపాల వాహన సేవ) పై అమ్మవారిని ఊరేగించారు. బ్రహ్మోత్సవాలకు ఉభయ దాతలుగా తెలంగాణ, వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ సంఘం ప్రతినిధులు వ్యవహరించారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో అనేకమంది గౌడ కుల పెద్దలు అమ్మవారికి పట్టు వస్త్రాలు, పూలు, పండ్లు, పూజా ద్రవ్యాలు తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. ఈ రోజు కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రధానాకర్షణగా నిలిచారు. అనంతరం 1500మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రముఖులు నకర కంటి మోహన్ గౌడ్, చింత రమేష్ గౌడ్, దూలం రాజేందర్ గౌడ్, దూలం పరమేశ్వర గౌడ్, చిర్ర రాజు గౌడ్, మార్క రజనీకాంత్ గౌడ్, ఎంపీటీసీ భీమ గాని సౌజన్య గౌడ్, బుర్ర రవీందర్ గౌడ్, బల్లికొండ రామ్మూర్తి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### 20న పద్మశాలీల ఆధ్వర్యంలో..

ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా ఎంతో ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈనెల 20 వ తేదీ సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలి బంధుమిత్రులతో కలసి భద్రకాళి బద్రేశ్వరుల కళ్యాణ మహొత్సవం ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు రవీందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం, కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు తెలిపారు. కావున వరంగల్ ఉమ్మడి జిల్లా పద్మశాలి కుల బాంధువులు కుటుంభ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షములకు పాత్రులు కావాలని కోరారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com